31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 07 అక్టోబర్ 2025 పేజీలు : 8

### ఎన్నికల ప్రవర్తన నియమావళికి

## లోబడి ఎన్నికలు నిర్వహించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 6 :** ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికలు నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. స్థానిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలకు సంబంధించిన అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం జగిత్యాల కేంద్రంలోని ఎస్ఆకెఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక

2లో

## గెలుపు గుర్రాల వేట

◆తలనొప్పిగా.. అభ్యర్థుల ఎంపిక



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

స్థానిక ఎన్నికల వ్యవహారం నియోజకవర్గ ఇంచార్జిలకు తలనొప్పిలా మారుతోంది. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, నేతల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రధానపార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. అధికార యంత్రాంగం చకచకా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆయా స్థానాల రిజర్వేషన్లు కూడా ఫైనల్ అయ్యాయి. 42శాతం రిజర్వేషన్ అంశంలో కోర్టు ఇచ్చే తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటే ఎన్నికల

2లో

## జగిత్యాలలో బిఆర్ఎస్ పోకడ కొనసాగుతుందా..?

◆కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణ కరువైంది

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,అక్టోబర్ 6 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ జగిత్యాలలో బిఆర్ఎస్ పోకడ కొనసాగుతుందా అని, జగిత్యాలలో కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణ కరువైందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-23వరకు రాష్ట్రంలో స్వేచ్ఛ, సమానత్వం కరువై నిర్భందం తీవ్రతరం కావడంలో ప్రజలు మార్పుకోరి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని, దీంతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుత వాతావరణం నెలకొన్నప్పటికీ జగిత్యాలలో మాత్రం బిఆర్ఎస్ పోకడ కొనసాగుతుందన్నారు. పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసిన పోకడ ఇంకా కొనసాగుతుందని, 2023లో బాలెపల్లి గ్రామంలో బిల్లుల చెల్లింపుల విషయంలో జాయింట్ పవర్ అంశంలో సర్పంచ్ భూపతిరెడ్డిపై దాడి జరిగిందని, బాలెపల్లి ఉపసర్పంచ్ బొక్కల గంగా రెడ్డి సర్పంచ్ భూపతిరెడ్డితో పాటు రేవంత్ రెడ్డిపై దాడి చేసిన మాట వాస్తవమని మేజిస్ట్రేట్ ఎదుట అంగీకరించి రూ.10వేల జరిమానా సైతం చెల్లించారన్నారు. బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతున్నప్పటికీ అదే దౌర్జన్యం జగిత్యాలలో కొనసాగుతుందన్నారు. ఇటీవలే బాలెపల్లిలో రేవంత్రెడ్డిపై దాడి చేస్తున్నారని గ్రామానికి చెందిన మల్లేశం అనే వ్యక్తి డయల్ 100కు కాల్ చేశాడని, పోలీసులకు సమాచారం ఇచ్చిన మల్లేశం, మధ్యవర్తిగా ఉన్న తిరుపతిరెడ్డిలపై కేసు నమోదు చేశారని, పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన రేవంత్రెడ్డిని పోలీసులు

2లో

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

◆మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

◆కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి, మెట్ పల్లి, అక్టోబర్ 6 :** కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులను మోసం చేస్తుందని, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం మెట్పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వమే మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇచ్చి క్వింటాల్ రూ.2800 చెల్లించి మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మొక్క జొన్న రైతులు పడుతున్న కష్టాలను తీర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రైవేట్ వ్యాపారులు క్వింటాల్ మొక్కజోన్న రూ.2వేలకు కొనుగోలు చేశారని, ఇప్పుడు ధర తగ్గించి కేవలం రూ.1800లకే కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ.2200 మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణలో

## ఔషధ మొక్కలు నాటాలి

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 06 :** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.వార్డు,ల్యాబ్,మెడికల్ స్టోర్స్,ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు.ఇక్కడికి వచ్చిన రోగుల తో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని,ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు.

**బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి**

అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన

2లో

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించి ఆహుతి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు జిల్లా వెదుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిప్పుంటిచ్చి ఆహుతి చేసిన దుండగులపై కఠిన శిక్ష విధించాలని సింగరేణి ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ గ్రహీత ఇరుగురాల శ్రీనివాస్ డిమాండ్ చేశాడు. దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు దుండగులు నిప్పంటించి ధ్వంసం చేసిన వారిపై కఠినంగా శిక్షించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని , రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ లాంటి వారి విగ్రహాలను ధ్వంసం చేయడం, హేమమైన చర్య అని, దుండగులపై చట్టరీత్య చర్యలు తీసుకొని మరొక మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పగడ్బందీగా కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సహకార సంఘం ఎన్నిక

### -అధ్యక్షుడిగా మిట్టపల్లి చంద్రయ్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 6 :** రామగుండం కార్పొరేషన్ లోని ఎనిమిదవ కాలనీలోని ప్రభుత్వ ఉద్యోగులు అందరు కలిసి స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో సర్వసభ్య సమావేశం నిర్వహించుకున్నారు సమావేశంలో శ్రీ ఆదివరాహ స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం అని నామకరణం చేసుకొని ఉద్యోగుల సహకార సంఘానికి అధ్యక్షుడిగా మిట్టపల్లి చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే డైరెక్టర్లు కార్యనిర్వాహకులను కమిటీని కూడా ఏర్పాటు చేసుకున్నారు దీనిలో మిట్టపల్లి చంద్రయ్య ... అధ్యక్షులు. శ్రీమతి గొర్రెపాటి ధనలక్ష్మి.. ఉపాధ్యక్షులు,ఆవిడపు రవి ...జనరల్ సెక్రెటరీ, చొప్పరి తిరుపతి... కోశాధికారిడైరెక్టర్లు గా. కుంట వెంకటేశం.. పడాల సతీష్ . శ్రీమతి తిప్పర్తి రజిత.ఆకుల శ్రీనివాస్ ,డాక్టర్ భోజన పెల్లి లక్ష్మణ్ కుమార్ డైరెక్టర్ ఎన్నుకోవడం జరిగింది అనంతరం అధ్యక్షులు మిట్టపల్లి చంద్రయ్య మాట్లాడుతూ, ఈ సొసైటీ సభ్యులలో సేవాభావము, పొదుపు అలవాటును పెంపొందించడానికి ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. సభ్యులు ఒకరికొకరు సహకారం అందించుకోవడానికి ఎవరైనా ఒక సభ్యునికి ఏదైనా ఆపద సంభవించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక నైతిక మద్దతు తెలపడానికి ఈ సంఘం ఏర్పాటు చేయబడినదని తెలిపారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికలు నిర్వహించాలి



**మొదటి పేజీ తరువాయి...** సంస్థల ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు సంబంధించి ఆర్వో, ఏఆర్వోలకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి స్థానిక ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా, నిబద్ధతతో, క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్, సంబంధిత అధికారులు,ఆర్వో,ఏఆర్వో లు పాల్గొన్నారు.

## జెడ్పీటీసి బరిలో ఉన్నత విద్యావంతురాలు నేవూరి మమతారెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 06 :**

ఎల్లారెడ్డిపేట మండల జడ్పిటిసి పదవిని జనరల్ మహిళకు కేటాయించారు.అట్టి స్థానం నుంచి ఎల్లారెడ్డిపేట మండలం మాజీ సర్పంచ్ ఉన్నత విద్యావంతురాలు నేవూరి మమతారెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్నారు.ఈ సందర్భం గా నేవూరి మమతారెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని పేద ప్రజల సేవ చేయడం కోసం తన ప్రతి అడుగు ఎల్లారెడ్డిపేట మండల ప్రజల శ్రేయస్సు కోసం బడుగు బలహీన వర్గాల కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆమే అంటున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట రాజకీయాల్లో ఆ పేరే సంచలనం ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి మహిళా సంఘం అధ్యక్షురాలుగా పనిచేశారు.జిల్లా స్వచ్ఛంద సంస్థ సేవకురాలుగా సుపరిచితురాలుమమత"అంటే "అనురాగం"మమత"అంటే ఆప్యాయత, మమతా"అంటే మాటలలో వాక్చాతుర్యం,పార్టీలకు అతీతంగా పేద, ధనిక అనే భేదం లేకుండా అందరిలో కలుపుగోలుగా ఉంటూ మండల ప్రజలు మెచ్చిన మహిళా నాయకురాలు నేవురి మమతారెడ్డి అని ప్రజలు అంటున్నారు. మండలం మరింత అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మమతారెడ్డిని మండల ప్రజలు జెడ్పిటిసిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

**మొదటి పేజీ తరువాయి...**
కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు.ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు.రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

## గెలుపు గుర్రాల వేట

**మొదటి పేజీ తరువాయి...**
నోటిఫికేషన్ వచ్చి వెంటనే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఆశావహులు టికెట్ల కోసం తమ నేతల చుట్టూ.. ప్రదక్షిణ చేస్తున్నారు. అయితే.. రాజకీయ ఒత్తిళ్లతో ఎమ్మెల్యేలు ఆయా పార్టీల నియోజకవర్గ ఇంచార్జిలకు టికెట్ల కేటాయింపు వ్యవహారం తలనొప్పిలా మారుతోంది.

**ఇబ్బంది పెడుతున్న అంశాలు ఇవే..**

ఆయా పార్టీల నుండి ఔత్సాహి కులు చాలా మంది టికెట్లు ఆశిస్తు న్నారు.ఎస్సి, ఎస్టీ, బిసి రిజర్వేషన్లు ఉన్న స్థానాల్లోనూ పోటీ ఉంది. జనరల్ స్థానాల్లో పోటీ మరింత తీవ్రంగా ఉంది. అయితే టికెట్లు ఆశిస్తున్నవారిలో ఇప్పటికే పదవులు అనుభవించినవారు, కొత్తవారు కూడా ఉన్నారు. మొదటినుండి పార్టీకోసం పనిచేస్తున్న వారు ఉన్నారు. గ్రామస్థాయిలో రాజీ పడే పరిస్థితులు కనిపించడం లేదు. వారిని సముదాయించడం తలనొప్పిగా మారుతోంది. రెబెల్ గా, ఇండిపెండెంట్ గా పోటీలో ఉంటే గెలుపుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఓట్లు చీలి ప్రత్యర్థులకు లాభం జరిగే అవకాశం ఉంది. అలాగే.. గ్రామాల్లో మంచి పేరున్న అభ్యర్థుల కోసం వెదుకు తున్నారు. సామాజిక సమన్వయం పాటించేలా టికెట్లు ఇవ్వాల్సి ఉంది. ఆయా గ్రామాల్లో ఓటరు లిస్టులో ఉన్న సామాజిక బలాబలాలు కూడా బేరీజు వేసుకుంటున్నారు. ఉదాహరణకు ఏదైనా గ్రామంలో యాదవ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండి బిసి రిజర్వేషన్ ఉంటే అక్కడ యాదవులకు ఇస్తేనే గెలిచే అవకాశం ఉంటుంది. దీంతో పాటు మండలాన్ని యూనిట్‌గా తీసు కుంటే..అన్ని సామాజిక వర్గాలకు టికెట్లు వచ్చేలా చేయాల్సి ఉంది.దీంతో అభ్యర్థుల ఎంపిక ఆయా పార్టీలకు సవాలే.

**డబ్బున్న అభ్యర్థుల కోసం వేట**

డబ్బు విచ్చలవిడిగా ఖర్చుచేసే అభ్యర్థుల కోసం పార్టీలు వెదుకు తున్నాయి.ఎన్నికల్లో డబ్బు కీలక పాత్ర పోషిస్తుందని, డబ్బులు పెట్టుకోనిదే.. ఓట్లు వేసే పరిస్థితి లేదన్న రిపోర్ట్ నేతలను కలవరపెడుతోంది.ఇదిలా ఉంటె.. డబ్బులు అభ్యర్థులే పెట్టుకోవాలని, పార్టీలు సమకూర్చే పరిస్థితి లేదని నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా చెప్తున్నారు. చివరి క్షణంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఏమైనా కొద్దో గొప్పో ఖర్చులకు ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ బి ఆర్ ఎస్, బి జె పి ల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదు. అధికార పార్టీకి గెలుపు సవాల్ అయినందున అభ్యర్థులకు "ఖర్చు"లకు డబ్బులు ఇవ్వొచ్చని ప్రచారం జరగడంతో ఆ పార్టీ టికెట్లకు కూడా డిమాండ్ పెరుగుతోంది. ఐతే ఇప్పటికే ఎంపిటిసిగా, జెడ్పిటిసిగా ఉన్నవారు మరోసారి పోటీ చేస్తామని ఒత్తిడి పెంచుతున్నారు. నిజానికి వారిపై తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో ఉంది. అయితే.. నియోజకవర్గ ఇంచార్జిలు వారిని ఏ విధంగా హ్యాండిల్ చేసి పోటీ నుండి తప్పిస్తారన్నది అర్థంకాని విషయంగా మారింది. టికెట్లు ఇవ్వకుంటే.. పార్టీ జంప్ అయి మరోపార్టీ నుండి పోటీ చేసే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి.

ఇప్పటికే ఆయా పార్టీలు ఇతర పార్టీలోని వీరికి గాలాలు వేస్తున్నాయి. అయితే వేచి చూసే ధోరణిలో ఆశావహులు ఉన్నారు. ఇదిలాఉంటే కొన్ని స్థానాల్లో అభ్యర్థులకు మంచి పేరు ఉన్నప్పటికీ.. వారికీ డబ్బులు పెట్టుకునే స్తోమత లేదు. వారికీ డబ్బు సమకూర్చడం కూడా ఇబ్బందేనని పలువురు చెప్తున్నారు. ఒక్కో జనరల్, బిసి స్థానంలో కనీసం రూ. 20 లక్షలకు పైగానే ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఆ స్థానంలో ఉన్న పోటీ చేసే అభ్యర్థులు డబ్బులు కలిగినవారైతే, గెలుపు సవాలుగా తీసుకుంటే.. ఇంకా ఎక్కువే ఖర్చు అయ్యే అవకాశం ఉంది.

**బీజేపీలో టికెట్లు ఎవరికో?**

హుజురాబాద్ నియోజకవర్గ బీజేపీలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ వర్గాలు ఉన్నాయి. ఇరు వర్గాలకు చెందినవారు టికెట్లు ఆశిస్తున్నారు. ఐతే.. ఈటల వర్గానికి టికెట్లు ఇస్తారా? లేదా? అన్న విషయంపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఏది ఏమైనా స్థానిక ఎన్నికల్లో గెలిచి పట్టు నిలుపుకునేందుకు అన్ని పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఆయా పార్టీల నియోజకవర్గాల ఇంచార్జిలకు అభ్యర్థుల ఎంపిక టికెట్ల కేటాయింపు తలనొప్పిలా మారుతోంది.

## జగిత్యాలలో బిఆర్ఎస్ పోకడ కొనసాగుతుందా..?

**మొదటి పేజీ తరువాయి...**
అరెస్టు చేసి రిమాండ్ తరలించారన్నారు. గంగారెడ్డి తనను భూపతిరెడ్డి, రేవంత్ రెడ్డిలు బండరాయితో కొట్టారని, కుట్రపూరితంగా ఫిర్యాదు చేస్తే ఎలాంటివిచారణ చేపట్టకుండా 307 సెక్షన్ కింద కేసు పెట్టారని, మెడికల్ ఎవిడెన్స్లో సాధారణ గాయాలు గా పేర్కొన్నప్పటికి హత్యాయత్న కింద కేసు నమోదు చేశారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ రాజ్యం నడుస్తుందా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఎవరికి రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. జగిత్యాలలో జరిగిన సంఘటనలను రాష్ట్ర డిజిపి దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# వెల్గటూర్ మండలంలో దంచి కొట్టిన వాన

## -రోడ్లపై వరదలు, ఇండ్లలోకి చేరిన నీరు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్ అక్టోబర్ 06 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలో ఆదివారం వానదంచికొట్టింది. ఈవర్షాకాలం సీజన్ లో పగటిపూట ఇంత పెద్ద ఎత్తున వర్షం పడడం ఇదే మొదటిసారి. ఉన్నట్టుండి ఒక్క సారిగా భారీ వర్షం కురియడంతో రోడ్లపై పెద్దఎత్తున వరద నీరు ప్రవహించడం తోపాటు,లోతట్టు ప్రాంతాల ఇండ్లలోకి నీరుచేరి ప్రజలుఇబ్బందిపడ్డారు.వాగులు వంకలు పొంగి కొన్నిప్రాంతాల్లో రోడ్యాంల పైనుండి నీరు ప్రవహిం చిరాకపోకలకు ఇబ్బందికల్గింది. కుమ్మరిపల్లె మోడల్ స్కూల్ వద్ద రోడ్డుపై వరదనీరు చేరి వాగును తలపించించింది. కొత్తపేటలో కురుమవాడలో పెద్ది శ్రీనివాస్ ఇంటి ముందు డ్రైనేజీ లేకపోవడంతో ఇంటి లోకి వరద నీరుచేరి ఇబ్బంది పడ్డారు. కొత్తపేట పడకల్ గ్రామాలమధ్య వాగు ఉధృతి పెరిగింది.మండలకేంద్రం వెల్గటూర్ బిడి,కాలనీలో వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కున్నారు. ఉమ్మడి వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో కురిసిన భారీ వర్షం లోతట్టు ప్రాంతాలజనజీవనాన్ని అతలా కుతలం చేసింది. వర్షాకాలం ముగుస్తున్న సమయంలోకూడా భారీ వర్షం కురవడంతో పొట్టకు వచ్చిన పంట పొలాలకు ఎక్కడ నష్టంవాటిల్లుతుందో ననిరైతులు ఆందోళనచెందుతున్నారు. బతుకమ్మ,దసరా పండుగ సందర్భం గా సందర్భంగా వివిధ గ్రామాల్లో చెత్త తొలగించక పోవడంతో వానకు తడిసి దుర్వాసన రావడం తో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వర్షాకాలంలో డ్రైనేజీ లు శుభ్రం చేయకపోవడం, పిచ్చిమొక్కలు పెరిగి వర్షపు నీరు నిలిచిపోవడం,రోడ్లు ఇరుకుగా మారడంతో గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రకృతి, వాతావరణంలో వచ్చిన పెను మార్పుల వల్ల ఎప్పుడు ఎప్పుడు ఏంజరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.ఋతువుల క్రమం మారిపోతు వింత వాతావరణం చోటుచేసు కోవడం చూస్తూనే ఉన్నాం.దీనికి కారణం మానవ సమాజ వింత పోకడంలేనని చెప్పక తప్పదు. ప్రకృతి విరుద్ధ చర్యలుమానుకోకపోతే మానవ మనుగడకు ముప్పు పొంచి ఉందనండంలో ఎలాంటి సందేహం లేదు.

# మంత్రి పొన్నం మాదిగలకు క్షమాపణ చెప్పాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 6 :** మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన మంత్రి పొన్నం మాదిగలకు క్షమాపణ చెప్పాలని జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు దుమాల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను కించపర్చే విధంగా మాట్లాడటం సరికాదని, 24 గంటల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని, ఆయన కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా సీఎం రేవంత్రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్, కో ఇన్చార్జి పోడేటి సునీల్, దయ్యాల హనుమంతు, కోల్లూరు సురేందర్, న్యాతరి రమేష్, రమేష్, గంగాధర మధుకర్, చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్, న్యాతరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ అవలెబుల్ స్కూల్ విద్యార్థులను బయటకు పంపిస్తే స్పందించారా...?



### -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 6 :** బెస్ట్ అవలెబుల్ స్కూళ్లలో విద్యార్ధులను యాజమాన్యాలు బయటకు పంపిస్తే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారా అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బెస్ట్ అవలెబుల్ స్కూళ్లలో చదువుతున్నది నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులేనని, జగిత్యాల జిల్లా కేంద్రంలో బెస్ట్ అపలెబుల్ స్కూళ్లలో విద్యార్ధులను బయటకు పంపివేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం బెస్ట్ అవలెబుల్ స్కూళ్లకు చెల్లించాల్సిన బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో డే స్కాలర్ విద్యార్థికి రూ.28 వేలు, రెసిడెన్షియల్ విద్యార్థికి రూ. 42వేల చొప్పున ప్రతి విద్యాసంవత్సరం విడతల వారిగా చెల్లించామని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని విద్యార్థులను మళ్లీ స్కూళ్లలో చేర్చాలని, ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## మంత్రి పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలి



**చురకలు విలేకరి, ఎండపల్లి, అక్టోబర్ 6 :** దళిత సమాజాన్ని కించపర్చే విధంగా మాట్లాడిన మంత్రి పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి అన్నారు. సోమవారం మండలంలోని రాజారాంపల్లి స్వామి వివేకానంద కూడలి వద్ద మంత్రి పొన్నం చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడటం సరికాదని, తన సహచార మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను అవమానించడం ఏమిటని, దళితులకు పదవులు ముఖ్యం కాదని,ఆత్మగౌరవం ముఖ్యమని, వెంటనే మంత్రి పొన్నం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, తాడూరి హన్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సుంకే తిరుపతి, లింగం పెల్లి నవీన్, సీపెల్లి సాగర్, ప్రవీణ్, వినోద్, రాజేందర్, శ్రీనివాస్, అరుణ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీ రహదారికి మరమ్మతులు చేయించండి

### -తాహసిల్దార్ వరప్రసాద్ కాలనీవాసుల వినతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని డబుల్ కాలనీలో కీ వెళ్లాలంటే రహదారి తీవ్ర ఇబ్బందిగా ఉందని కోరుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తాహసిల్దార్ వరప్రసాద్ కు సోమవారం కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు.గతకొంత కాలముగా ఆర్ అండ్ బి రహదారి నుండి కాలనీ వరకు రోడ్డంతా గుంతల మయమై ప్రయాణాలకు ఇక్కట్లుగా మారితే శ్రమదానం చేసి రహదారిని శుభ్రపరచుకున్నామని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపించి కాలనీవాసులను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో చెటుపల్లి నరేంధర్, అబ్దుల్ సల్ బాబా, జాదవ్ రామ్ నాయక్, రాములు ,మౌనిక, రంగనాయక్ ,సత్తమ్మ, శారద, గోపి, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్‌కు ఆపన్నహస్తం అందించండి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చెందిన మాలిపటెల్ అశోక్ కుమారుడు నవీన్ గత కొంతకాలంగా జాండిస్ బ్లడ్ తగ్గి పోయింది శరీరం లోపల అన్నం పేగులకు పూర్తిగా ఇబ్బంది కావడంతో గత ఐదు రోజులుగా నిజామాబాదు లో ఆసుపత్రిలో ఐ సి లో చికిత్స నిమిత్తం ఉన్నాడు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం ఉండడంతో ఇప్పటికే చాలా ఖర్చుకాగ వాళ్లకి ఎటువంటి ఆధారం లేకపోవడంతో అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.దాతలు పోన్ పై ద్వారా 97033 94556 ఎంతో కొంత ఆర్థికంగా సాయం చేయ్యలని కుటుంబ సభ్యులకు కోరుతున్నారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడియత్నాన్ని ఖండిస్తున్నాం

**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 6 :** న్యాయపరిరక్షణలో దేశంలో అత్యున్నత స్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ కుల దురహంకారం, మత అసహనం దేశమంతటా రాజ్యమేలుతున్నాయన్నారు. రాజ్యాంగం,ప్రజాస్వామ్యంచ న్యాయవ్యవస పట్ల ఏమాత్రం గౌరవం లేని అనాగరిక,అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయని,నీటిని కట్టడి చేయాల్సిన పాలకులే ప్రత్యక్షంగా, పరోక్షంగానో ప్రోత్సహించడం ఆందోళన కల్గిస్తుందన్నారు. సిజెనపై దాడికి ప్రయత్నించిన న్యాయవాదిని అరెస్టు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీకి పరామర్శ



**చురకలు విలేకరి, కోరుట్ల, అక్టోబర్ 6 :** ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు మాతృమూర్తి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం సత్తా చాటుతుంది

**-ఉమ్మడి జిల్లా ఎంఐఎం ఇంచార్జి యాసర్ అర్ఫాత్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల అక్టోబర్ 6 :** రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసిర్ అర్ఫాత్ అన్నారు. సోమవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ స్థితిగతులు తెలుసుకొని వారికి దిశా నిర్దేశం చేయడానికి ఎంఐఎం కరీంనగర్ జిల్లా ఇన్చార్జి యాసిర్ అర్ఫాత్, జిహెచ్ఎంసి రియాసత్ నగర్ కార్పొరేటర్ మీర్జా సలీం బేగ్, కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌లు పర్యటించారు. అనంతరం ఓఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాసిర్ అరఫాత్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు.స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏ రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ,ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబో తుందని,జగిత్యాల జిల్లాలో ఎక్కువ స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటు తామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీ నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్‌పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్‌ల పరిధి లో తమ అధినేత ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ప్రకటించారు.ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని,దళిత, అణగారిన,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈకార్యక్రమంలో..ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహాన్,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు యునూస్ నదీమ్, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ,నాయకులు వాజిద్,హాఫీజ్ ఖురేషీ,రహీం,సురేష్, కరీం,మెట్‌పల్లి నాయకులు అఖీల్, చాంద్ పాషా, షెహబాజ్, మహమ్మద్ ఇర్ఫాన్, హుస్సేన్, గఫార్, చాంద్, షోయబ్, అబ్దుల్ ఘనీ, షకీల్, సాబీర్, జాకీర్‌తో పాటు అన్ని పట్టణ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రాలు ప్రారంభం కాక...గిట్టుబాటు ధర రాక

**- గిట్టుబాటు ధర లేక దిగులు చెందుతున్న రైతన్న**
**- వర్షాల కారణంగా తడిసి ముద్దవుతున్న మొక్కజొన్న**
**- ఇప్పటికే పలు కార్యాలయాల్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (06) :** రైతులు తమ వ్యవసాయ క్షేత్రలలోవానకాలం సాగు చేసిన మెక్కజోన్న పంట చేతికొచ్చింది. గ్రామాల్లో మెక్కజోన్న కంకీ కోత, కంకుల బూరు తీత, కంకుల నుంచి ఒలిచిన మక్కల ఆర బోత వంటి పనులు జోరందుకున్నాయి.అయితే ఎన్నో ఆశలతో పండించిన మక్కలకు ప్రస్తుతం మార్కెట్లో పలుకుతున్న ధర రైతు లను ఆందోళనకు గురి చేస్తున్నది. క్వింటాల్ మక్కలకు రూ. 1500 నుంచి రూ.1800 వరకు మాత్రమే పలుకుతున్నది. కనీస మద్దతు ధర 2025-26 సీజన్ లో క్వింటాల్ మక్కలకు రూపాయలు 2,400 ప్రభుత్వం ఖరారు చేసిన విషయం తెలిసిందే. పంట చేతి కొచ్చి మార్కెట్ కు తరలించే సమయం ఆసన్న మైనప్పటికీ ప్రభుత్వం తరపున మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ఇంకా ఏజెన్సీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో తాత్సారం జరుగుతున్నది. కొనుగోలు కేంద్రాల అంశంపై ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో మార్కె ట్లో మక్కల ధర రోజు రోజుకూ పతనమవుతున్నది. దళారులు సిండికేట్లుగా మారి మక్కరైతులను దగా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే ప్రస్తుతం మార్కెట్లో పలుకుతున్న ధర రూ.600కు పైగా తక్కువ ఉండడం పట్ల రైతులు ఆవేదన చెందుతు న్నారు. ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రకటిత కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు, రైతులు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్నారు.అయినా,ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడక పోవడం ఒకింత రైతాంగంలో అసహనం వ్యక్తమవుతున్నది.మండలాల్లో వేలాది ఎకరాల్లో మక్క పంటను ఈ వానకాలం సీజన్లో సాగు చేశారు. పసుపులో అంతర పంటగా,విడిగా మక్క సాగు చేస్తున్నరు.కాగా, రైతులు మక్క లు ఆరబోసి శుభ్రం చేసి విక్రయించడానికి సిద్దం చేస్తున్నారు. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న ధర వారిని నిరాశపరుస్తున్నది. ఇప్పటికే ఇబ్రహింపట్నం తాసిల్ కార్యాలయంలో రైతు సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇప్పటికే చేతికొచ్చిన మొక్కజొన్న పంట వర్ష కారణంగా గిట్టుబాటు ధర లేక విక్రయాలు చేయని రైతుల మొక్కజొన్న పంట వర్షానికి తడిసి ముద్దవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల ఆదుకోవాలని మెక్కజోన్న రైతులు కోరుతున్నారు.

**మద్దతు ధరతో కొనుగోలు చేయాలి**

**నల్ల రమేష్ రెడ్డి (జగిత్యాల జిల్లారైతు ఐక్యవేదిక అధ్యక్షుడు)**



2025-26 సీజన్ కు గానూ ప్రభుత్వం మక్కలకు కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ.2,400 ప్రకటించింది. గతేడాది క్వింటాలు రూ. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు 2.225 ఉండగా ఈసారి రూ.175 పెంచారు. మద్దతు ధర పెంపు మంచిదే కానీ మార్కెట్ లో దళారులు అంత ధర పెట్టడం లేదు. ప్రభుత్వము కోనుగోలు కేంద్ర లను ఎర్పాటుచేస్తే తప్ప రైతులకు మేలుజరగదు.

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**ముండల నవిన్ రైతు కేశాపుర్**

ప్రస్తుతం మార్కెట్లో లో దళారుల హవా నడుస్తున్నది. క్వింటాల్ మక్క లకు రూ.18వందల నుండి 19 వందల లోపు మాత్రమే ధర పలుకుతున్నది. ప్రభుత్వం తరపున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో మక్కల ధర పెరగకుండా దళారులు సిండికేట్ అయి రైతులను దోపిడీ చేస్తున్నారు.తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో మక్క లను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల దేవదాస్ అమ్మ చల్ల అశమ్మ ఇటీవల మృతిచెందిగ,అదే గ్రామంలో ఆశ కార్యకర్త రాజమని భర్త బూరం దేవదాస్ మృతిచెందగా ఇరు కుటుంబాలను పరామర్శించి మృతి చెందిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 6 :** ధర్మపురి మండలంలోని నక్కలపేట గ్రామానికి చెందిన బగ్గి లక్ష్మి(50) అనే మహిళ ఆదివారం సాయంత్రం గ్రామంలో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తుండగా బుగ్గారం గ్రామానికి చెందిన భారత రాజశేఖర్ అనే వ్యక్తి అతి వేగంతో, అజాగ్రత్తగా కారు నడిపిస్తూ తన కారుతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లక్ష్మికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లక్ష్మి మృతి చెందగా, మృతురాలి కోడలు బగ్గి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

## సీఎం సలహాదారుని కలిసిన కృష్ణారావు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 6 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సలహదారు వేం నరేందర్ రెడ్డిని సోమవారం హైద్రాబాద్లో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, పలు అంశాలపై ఆయన చర్చించినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 6 :** ప్రస్తుత వర్షాకాల దృశ్య రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలని వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించినటువంటి మొక్కజొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు 1800 లకు కూడా కొనడం లేదని,వర్షాల కారణంగా చేతికొచ్చిన మొక్కజొన్న పంటను రైతులు నిలువ చేసుకునే పరిస్థితి లేక దళారులకు అమ్మే పరిస్థితి వచ్చిందని,దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల దగ్గర మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నారని దానితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కాంగ్రెస్ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఎన్నికల కోడ్‌ను బేకాతర్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 06 :** ఎన్నికల కోడ్‌ను పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ బేకాతర్ చేస్తున్నారు,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ కమాన్‌కు ఎదురుగా ఉన్న కనకదుర్గ సూపర్ మార్కెట్ పక్కన మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ వాల్ పోస్టర్లను గతంలో స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ వాళ్లు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పలు చోట్ల




అతికించారు.అట్టి వాల్ పోస్టర్ల ను పంచాయతీ కార్యదర్శి నామికేవాస్తే గా కొన్నిచోట్ల సిబ్బందితో తొలగించారు. గ్రామంలో మరికొన్ని చెట్ల తొలగించ లేకపోయారు.వాటిని చూసి ఎన్నికల కోడ్ వచ్చి ఇన్ని రోజులు అవుతున్న ఇక్కడ వాల్ పోస్టర్లు కనబడుతుం డడంతో ఇక్కడ ఎన్నికల కోడ్ ఉందా కోడ్ అమలు అవుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా మండల ఎన్నికల ఇన్చార్జి అధికారులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటే ఎన్నికల కోఢ్ తూచా తప్పకుండా పాటిస్తారని ఎన్నికలకోడ్ కచ్చితంగా అమలవు తుందని పలువురు అంటున్నారు.

# నియంతృత్వ బిఆర్ఎస్ పరిపాలనను అంతమొందించిన ఘనత కాంగ్రెస్‌ది

**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 06 :** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకోవడం కోసం,,,,,తొమ్మిదిన్నర సంవత్సరాల దుష్ట దురహంకార అవినీతి అక్రమ నియంతృత్వ బిఆర్ఎస్ పరిపాలనను అంతమొందించిన ఘనత మీ అందరిదని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది,ఈ సమావేశానికి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడారు మన దగ్గర ఫలితం రాకపోయినా మీరందరు 20 నెలల క్రితం రాష్ట్రవ్యాప్తంగా కష్టపడి చెమటోడ్చి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారన్నారు, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ పేరిట చెప్పుకొని ఈ రాష్ట్ర ప్రజలను దోసుకుని తిందన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్నామన్నారు ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ప్రజలకు ఇచ్చినాం 6గ్యారంటీలను అమలు చేద్దాము అంటే గత ప్రభుత్వం మన నెత్తి మీద 8లక్షల కోట్ల అప్పులు నాలుగున్నరకోట్ల పెండింగ్ బిల్లులు మొత్తం ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పులు చేసి ప్రతి వ్యక్తికి మూడు లక్షల రూపాయల అప్పు చేస్తే దానిని అధిగమిస్తూనే ఒక్కొక్క హామీని నెరవేస్తున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,మహిళలకు పావుల వడ్డీ రుణాలు,ఆరోగ్యశ్రీని 10లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు, రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా పెంచడం జరిగిందని ఒక గింజ కూడా కూత లేకుండా నూటికి నూరు శాతం మహిళా సంఘాల ద్వారా కొనుగోళ్ళు మహిళలను లక్షాధికారులను చేయాలనే ఉద్దేశంతో మహిళా సాధికారత సాధించాలనే సదుద్దేశంతో మహిళా సంఘాలకు బస్సులు పెట్రోల్ బంకులు ఇవ్వడం జరిగిందన్నారు.గురుకుల, ఆశ్రమ మోడల్ స్కూల్,కస్తూరిబా స్కూల్లలో విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని విద్యను ఒక పెట్టుబడిగా చూస్తూ వారికి డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 56వేల ఉద్యోగాలు పరిపాలన కుందు పడకుండా ఉండాలని ఉద్దేశంతో గ్రూపు 1 ఎగ్జామ్ నిర్వహించి 600 మందికి గ్రూప్ వన్ నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందని గత ప్రభుత్వ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఉద్యోగుల పదవీ విరమణ తప్పా ఒక్క రిక్రూట్మెంట్ చేసుకున్న పాపాన పోలేదన్నారు.విద్యావ్యవస్థను బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాష్ట్రంలో సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు పంచభూతాల్లో ఏ ఒక్క దాన్ని కూడా వదిలిపెట్టలేదని అలీ బాబా40 దొంగలు అన్నట్లు వారు వ్యవహారించారని ఆయన గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదహారు లక్షల రేషన్ కార్డులను తొలగిస్తే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ధనికుని ప్లేట్ లోప అన్నమైతే ఉందో పేదవాన్ని ప్లేట్లో కూడా అదే అన్నము ఉండాలనే సన్న బియ్యం బ్రతకాన్ని దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ లో రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అందరికీ సన్న బియ్యం ఇస్తున్నమన్నారు. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని నిరుపేదలందరికి ఇస్తున్నామన్నారు. భారతదేశ స్వతంత్రం కోసం కొట్లాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భం గా ఆయన గుర్తు గుర్తు చేస్తూ ఆ పార్టీ అభ్యర్థులందరినీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి ఈ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్లు షేక్ సబేరా బేగం గౌస్ , రాములు నాయక్,ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్ నాయక్ , జిల్లా మైనారిటీ సెల్ అద్యక్షులు సాహెబ్ ,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు డైరెక్టర్లు మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల,గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 5 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శోభయాత్ర ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా నవ రాత్రి ఉత్సవాల నిర్వహించి శోభయాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. కోలాటాలు మరియు వివిధ నృత్యాలు నడుమ నిమజ్జనాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున బాగా భజంత్రీలు డిజె సౌండ్ ల మధ్య వేలాది మంది భక్తుల రాకతో కమాన్ పూర్ సందడి నెలకొంది.వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు ఐమాక్స్లైట్లను ఏర్పాటు



చేయడం జరిగింది. దుర్గామాత శోభాయానం కన్నుల పండుగ జరిగింది. దుర్గామాత వద్ద ముందుగా పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి వాహనంలో కమాన్ పూర్ మండల కేంద్రంలోని వాడవాడలో ఊరేగింపు నిర్వహించారు. హద్దులు ఎదురుగా వచ్చే అమ్మవారికి టెంకాయ సమర్పించారు. అర్ధరాత్రి వరకు కొనసాగింది.ఊరేగింపు అనంతరం మంథని గోదావరి నదికి తీసుకువెళ్లి అమ్మవారిని నిమజ్జనం చేశారు. అలాగే సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను సన్మానించారు.

**దుమ్మురేపిన ఉప్పల్ బాలు....**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని దుర్గ మాత నిమజ్జహానికి ప్రముఖ యూట్యూబర్ ఉప్పల్ బాలు తో పాటు ఆయుష్ హాజరయ్యారు. వారు బోనంకొండ నెత్తిపై పెట్టుకొని డ్యాన్స్ నిర్వహించారు. మహిళలు ఉప్పల్ బాలు తోపాటు ఆయుష్ తో కలిసి వృత్యాలు నిర్వహించారు. వీరిద్దరి నృత్యాలు దుమ్ము రేపాయి. కాగా యువత ఉప్పల్ బాలుతో సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు.

# ఉమామహేశ్వర వెజిటేబుల్స్ ఫ్లవర్స్ షాప్ ప్రారంభోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 06 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో ఉమా మహేశ్వర వెజిటేబుల్స్ అండ్ ఫ్లవర్స్ షాపును ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి సోమవారం ప్రారంభోత్సవం చేశారు.ఉమామహేశ్వర వెజిటేబుల్స్ ఫ్లవర్స్ షాపును ప్రారంభించి ఈరోజుల్లో తమ కాళ్లపై తాము నిలబడి ఏదో వ్యాపారం చేసి బ్రతుకుదెరువు ఎంచుకోవాలని యువతకు ఆదర్శంగా నిలిచిన బందారపు భానురెడ్డి దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేవూరి రవీందర్ రెడ్డి, అంతేర్పుల గోపాల్, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గోగూరి బాపురెడ్డి, హరికిషన్ లక్ష్మిరాజం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆశీస్సులతో సర్పంచ్‌గా బరిలో ఉంటా

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో సర్పంచ్ గా బరిలో ఉంటా అని మాజీ విఆర్వో ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి రాజేశ్వరరావు అన్నారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన నడిపెల్లి రాజేశ్వరరావు అందరికీ సుపరిచితుడే. గత రెండు రోజుల క్రితం హైదరాబాదులో



రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబును కలిసి తాను ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా బరిలో ఉంటానని తెలిపారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబు సైతం సానుకూలంగా స్పందించినట్లు రాజేశ్వరరావు తెలిపారు. కాగా ఇప్పటికే గ్రామంలో రాజేశ్వరరావు ప్రజలతో మమేకమై తిరుగుతూ ప్రచారం నిర్వహించుకోవడం జరుగుతుంది. అలాగైనా గెలిచి ప్రజలకు సేవలు చేయాలని ఉద్దేశంతోనే సర్పంచ్ బరిలో ఉంటున్నానని రాజేశ్వరరావు పేర్కొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన పూసల సంఘం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** మంథని పూసల సంఘం భవనానికి నిధులు కేటాయించినందుకు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.మంథని పూసల సంఘం పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని పూసల సంఘం భవనానికి మంత్రి నిధుల కింద 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు గాను ఆదివారం రోజున హైదరాబాద్లోని మంత్రి కార్యాలయంలో మంథని పూసల సంఘం నాయకులు ఐటి శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు పట్టెం నరసయ్య చేను రవి కావేటిసమ్మయ్య కావేటి శ్రీనివాస్ కావేటి రవి గుడ్ల గురువేష్ తదితరులు ఉన్నారు.

# సుందరం ఫౌండేషన్ ద్వారా పలువురికి సహకారం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** కమాన్ పూర్ మండలం లో పలువురికి సుందరం ఫౌండేషన్ ద్వారా నగదు తో పాటు బియ్యాన్ని మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో అందజేశారు.కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన దూలం సంపత్ గౌడ్, గీతా కార్మికుడు ఇటీవల ఈత చెట్టు పై నుంచి పడిపోవడం వల్ల కుడికాలు విరిగిన విషయం తెల్సుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆదేశాల మేరకు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంపత్ ను పరామర్శించి .3000/- రూపాయల ఆర్థిక సహాయం ఫౌండేషన్



సభ్యులు అందజేశారు.ఇటీవలే నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ దశదిన ఖర్మ ఈరోజు జరుగనున్న కారణంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు 25 కిలోలబియ్యం సుందరం ఫౌండేషన్ సహకారంతో అందజేశారు. గతంలో అంత్యక్రియల నిమిత్తం 2000/- రూపాయలు ఫౌండేషన్ సభ్యులు అందజేయడం జరిగింది.బాపూజీ నగర్లో నివసిస్తున్న కోటగిరి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు సుందరం ఫౌండేషన్ సహకారంతో ఈరోజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, పొన్నం శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.సహకారం అందించిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామికి అలాగే సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు బాధితుల కుటుంబ సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

### దళిత, బిసి, ముస్లిం సమస్యల

# పరిష్కారం కోసం ఎంఐఎంను గెలిపించాలి

**-పెద్దపల్లి జిల్లాలో స్థానిక ఎన్నికల్లో ఎంఐఎం సత్తా చాటాలి**

**-ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసర్ ఆర్ఫాత్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), అక్టోబర్ 6 :** స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీలను కలుపుకొని పోటీ చేయబోతుందని ఎంఐఎం పార్టీ ఆదరించి ఎక్కువ సంఖ్యలో ఎంఐఎం అభ్యర్థులను గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసర్ అర్ఫాత్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పెద్దపల్లిలో పట్టణంలో మహమ్మద్ బేగ్ నివాసంలో పెద్దపల్లి జిల్లా స్థాయి పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యాసర్ అర్ఫాత్, జిహెచ్ఎంసి రియాసత్ నగర్ కార్పొరేటర్ మీర్జా సలీం బేగ్ లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో దళిత, బిసి, ముస్లిం వార్డులు అభివృద్ధి జరగాలంటే, దళిత,ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎంఐఎం పార్టీ అభ్యర్థులను అత్యధికంగా పంచాయితీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిల్ కు గెలిపించి పంపిస్తేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. పెద్దపల్లిలో దళిత బిసి ముస్లిం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వీటి పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీనీ ఆదరించి గెలిపిస్తే, చొరవ తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా మొగల్పురా ప్రాంతంలో ఎంఐఎం పార్టీ పట్టణ శాఖ కార్యాలయాన్ని కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహాన్, ఎంఐఎం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ అడ్వకేట్ నాయకులు ఉమేర్, కలీం, శోభి బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి (కాకా) 96 వ జయంతి



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 6 :** హుజురాబాద్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి (కాకా) 96 వ జయంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. వెంకటస్వామి జీవితమంతా తెలంగాణ ప్రజలు, రైతాంగం కోసం తెలంగాణ బడుగు బలహీన వర్గాల కోసం సింగరేణి కార్మికుల కోసం పనిచేశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత,మండల అధ్యక్షురాలు పుల్ల రాధ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు దశరథం, బ్లాక్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, తౌసిఫ్ నర్సింగ్, సొల్లు సునీత, రిబ్కా, మొలుగు రాధ, మధుకర్, రియాజ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ దంపతులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 06 :**

మంత్రి సీతక్క సిరిసిల్ల పట్టణానికి వచ్చిన సందర్భంగా సోమవారం ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ బాయి దంపతులు కలిసి శాలువతో సోమవారం సత్కరించారు.అక్కడ ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్‌రెడ్డిలు న్నారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మంత్రి సీతక్కకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయిని ఏఎంసి చైర్మన్ వాళ్ళ జిరాక్స్ అని పరిచయం చేయగా మంత్రి సీతక్క తో పాటు అక్కడ ఉన్న వారందరు గోళ్ళుమని నవ్వుకున్నారు. తమ్ముడు గౌస్ బాయి చాలా సార్లు తనను కలిశాడని చాలా ముచ్చట్లు చెబుతూ నవ్విస్తాడని చెప్పుకొచ్చింది.

## బిజెపి పార్టీకి రాజీనామా చేసిన బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు

**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 06 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు,బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు మోటం విష్ణుమూర్తి బిజెపి పార్టీకినా వ్యక్తిగత కారణాలతో బీజేపీ క్రియాశీల సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేశారు.వీణవంక మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు నరేష్ గౌడ్‌కీ రాజీనామా పత్రాన్ని పంపించడం జరిగింది.తన రాజీనామాను ఆమోదించాలని కోరారు.



## వంగ మల్లారెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 06 :** ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ మల్లారెడ్డిని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు.మల్లారెడ్డి బిపి షుగర్ డౌన్ అయ్యి అనారోగ్యానికి గురై సిరిసిల్లలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ట్రిట్ మెంట్ తీసుకొని కోలుకున్నాడు, ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యి స్వగ్రామమైన హరిదాస్ నగర్‌లోని తమ ఇంటికి రాగా ఈ విషయం తెలుసుకున్న ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకులు నేవూరి రవీందర్ రెడ్డి,బండారి బాల్ రెడ్డి, మూర్తి వెంకటేష్,ఉత్తర్ల లక్ష్మణ్, గురుక పర్శరాములు యాదవ్‌లు హరిదాస్ నగర్ వెళ్లి తన ఇంట్లో పరమర్శించారు.

## పోలీస్ డ్యూటీ కాదు ప్రజాసేవ కూడా చేస్తాం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** కేవలం పోలీస్ డ్యూటీ కాకుండా తాము కూడా ప్రజలకు ఉపయోగపడే సేవ చేస్తామని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ సిరికొండ అనిల్ నిరూపించారు. పెద్దపల్లి నుండి మంథని వెళ్లే ప్రధాన రహదారి రైల్వే ప్లై ఓవర్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పెద్ద గోతి పడ్డది. నిత్యం పోలీస్ డ్యూటీ చేసే అనిల్ వాహనదారుల ఇక్కట్లను చూసి తానే స్వయంగా పార తీసుకువచ్చి అందులో మట్టి పోసి గుంతను పూడ్చి వేశారు. దీంతో దారి గుండా వెళ్లే పలువురు తమ సెల్లో బంధించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. గుంతపూర్చిన అనిల్ ను పలువురు అభినందించారు. తాను పోలీసు ఉద్యోగం తోపాటు కనిపించిన గుంతను అనిల్ పూడ్చివేయడంతో వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 06 :** మానకొండూరు మండలం జగ్గయ్యపల్లి వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్పై ఇద్దరు వ్యక్తులు జగ్గయ్యపల్లి నుండి అన్నారం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ను ఓవర్ టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి ఒకరు టైర్ కింద పడ్డాడు. దీంతో రామగిరి రాకేష్ (28) కాలు నుజు నుజ్జు కాగా,నరేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి, పైలట్ శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తులకు ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



# కరీంనగర్ కార్పొరేషన్‌పై ఎంఐఎం జెండా ఎగరాలి

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏరాజకీయ పార్టీతో పొత్తు ఉండదు**

**-కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి యాసర్ అర్ఫాత్ కరీంనగర్లో 38 స్థానాల్లో కమిటీలు వేశాం**

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**కరీంనగర్ అక్టోబర్ 06 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఏ రాజకీయ పార్టీతో పొత్తు ఉండబోదని, ఎంఐఎం కార్యకర్తలు ప్రతి డివిజన్లో సమిష్టిగా అందరిని కలుపుకుపోతూ, వర్గ విభేదాలను పక్కన పెట్టి, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం పార్టీ జెండాను ఎగుర వేయాలని,సర్పంచ్ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో సైతం పోటీ చేసి సత్తా చాటలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసిర్ అర్ఫాత్ పిలుపునిచ్చారు. ఎంఐఎం అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం దారుస్సలాం ఎంఐఎం పార్టీ కార్యాలయంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ సలీం బేగ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి కరీంనగర్ నగర కమిటీ నాయకులతో, మాజీ కార్పొరేటర్లతో, కార్యకర్తలతో ముఖాముఖిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గులాబ్ అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో 66 డివిజన్లకు గాను 38 డివిజన్లలో కమిటీలు వేశామని, 25డివిజన్లలో ఎంఐఎం పార్టీ బలంగా ఉందని, ఈ25 డివిజన్లలో ఎంఐఎం పార్టీ అభ్యర్థులు గెలిచే అవకాశం ఉన్నందున పోటీ చేసేందుకు అనుమతి కల్పించాలని, జిల్లా ఇన్చార్జి యాసిర్ అర్ఫాత్ కు, మిగతా అబ్జర్వర్లకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం ఎంఐఎం పార్టీ పోటీ చేసి సత్తా చాటుతుందన్నారు.అనంతరం ఉమ్మడి ఎంఐఎం జిల్లా ఇన్చార్జ్ యాసర్ అరఫాత్ మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, రామగుండం, కరీంనగర్, పెద్దపల్లిలో సైతం ఎంఐఎం పార్టీ పోటీ చేసి పెద్ద ఎత్తున విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఎంఐఎం పార్టీలో చేరే వారి కోసం అందరికీ తలుపులు తెరిచే ఉంచామన్నారు. ఈసందర్భంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సూచన మేరకు.. పార్టీ అధ్యక్షుడి నిర్ణయమే సుప్రీం అని, పార్టీ బలోపేతం కోసం అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాలకు యావాన్మంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు కట్టుబడి పనిచేయాలని, ఎంఐఎం శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో, పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జ యాసిర్ అరఫాత్ కు, గులాం అహ్మద్ అలుగునూర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం సమావేశం ముగిశాక దారుస్సలామ్ లో గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం శ్రేణులు యాసిర్ అర్ఫాత్ కు, అబ్జర్వర్లకు ఆత్మీయంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహాన్, ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, హాఫిజ్ యూసుఫ్, ఖమరొద్దీన్, ఆతిన, ఖాజా, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, ఆరిఫ్ అహ్మద్, మాజిద్ హుస్సేన్, నాయకులు అలిబాబా, అజర్ దబీర్, మొసీన్ మొహియుద్దీన్, వాజిద్ అలీఖాన్, సాజిద్, అంజద్ ఖాన్, ఖాజా మజహరోద్దీన్, తాజుద్దీన్, కాజమ్ ఖాన్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు దామోదర్ రెడ్డికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 6 :** మానకొండూర్ మండలం పచ్చునుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నహుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి వాసి పోరెడ్డి దామోదర్ రెడ్డికి నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 ఇటీవల అందుకున్న సందర్భంగా మంగళవారం కరీంనగర్ అలకాపురి కాలనీ రెడ్డి సంఘంఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి, మెడికల్ లక్ష్మా రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వీణవంక మాజీ జడ్పీటీసీ సహాదేవ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సమ్మి రెడ్డి, రామ్ రెడ్డి, లయన్స్ క్లబ్ కాంతాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అయన చేసిన చేసిన కృషికి జాతీయ స్థాయిలో అవార్డు రావడం హర్షణీయమని వారన్నారు. వేలాది మంది విద్యార్థులను దామోదర్ రెడ్డి తీర్చిదిద్దారని, అయన వద్ద చదువుకున్న విద్యార్థులు దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని ప్రశంసించారు. అయన వేలాది మందికి ఆంగ్లం మాట్లాడడంలో తర్ఫీదు ఇచ్చారని, వారంతా అత్యున్నత కార్పొరేట్ కంపెనీల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకున్నారని ప్రశంసించారు. మైక్రోసాఫ్ట్, ఐ బి ఎం, టెక్ మహీంద్రా, అమెజాన్, గూగుల్ నెట్ ఫ్లిక్స్, మెటా వంటి కంపెనీల్లో ఉన్నత స్థానాల్లో దామోదర్ రెడ్డి శిష్యులు ఉండడం జిల్లాకే గర్వకారణమని ప్రశంసించారు. దామోదర్ రెడ్డి లాంటి ఉపాధ్యాయుడు కరీంనగర్ జిల్లాలో పనిచేయడం విద్యార్థులు అదృష్టమని అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి

**-కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 06 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని కమాన్ పూర్ మండల నాయకులు పేర్కొన్నారు.కమాన్ పూర్ మండలం గొల్లపల్లి, పెరపల్లి, రొంపికుంట, నాగారం గ్రామాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ బాకీ కార్డులు కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గడపగడపకు పంపిణి చేసారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు చెయ్యలేదో కాంగ్రెస్ నాయకులను నిలదీయ్యాలని అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని



అన్నారు. ప్రజలు కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని పెద్దపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని మండల శాఖ అధ్యక్షుడు వయడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి గెలుపు గుర్రాలను బరిలోకి నిలపాలని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలంపై ప్రజల్లో ఎండగట్టాలని అన్నారు. ముఖ్యంగా అధికార పార్టీతో పాటు బిజెపికి మధ్యనే పోటీ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో బిజెపి ప్రచారంలో ముందంజలో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, దండే లక్ష్మీనారాయణ, జంగ పల్లి అజయ్, పెద్దపల్లి శ్యాంసుందర్, పంత కాని విశ్వతేజ, బర్ల సదానంద ముదిరాజ్, పిల్లి చంద్రయ్య ముదిరాజ్, గట్టు శ్రీనివాస్ గౌడ్, పిడుగు రమేష్ ముదిరాజ్, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణ మేస్త్రీలకు సన్మానం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 06 :** కరీంనగర్ కార్పొరేషన్ లోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ నిర్మాణం పూర్తయిందని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కంది అశోక్ రెడ్డి తెలిపారు. త్వరతగతిన ఆలయ నిర్మాణం పూర్తి చేసిన మేస్త్రీలను ట్రస్ట్ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కంది అశోక్ రెడ్డి మాట్లాడారు. నవంబర్ 8 శ్రీ లక్ష్మీ గణపతి స్థిర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 20 సంవత్సరాల క్రితం శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం ఏర్పడిందని వివరించారు.దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి చేస్తున్నామని.. ఇప్పటికే 30 లక్షలు సమకూర్చామని.. మరి కొంతమంది దాతలు ముందుకు వస్తే ఆలయ అభివృద్ధి పూర్తి అవుతుందని అన్నారు.దాతలు ఎవరైనా విరాళం ఇచ్చేందుకు ముందుకు రావాలని కోరారు. ఆలయ నిర్మాణం త్వరత గతిన పూర్తి చేసిన మేస్త్రి జ్ఞాన గురు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బాధ్యులు కంది అశోక్ రెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది రామచంద్ర రెడ్డి, జాపా రవీందర్ రెడ్డి, కంది శ్యాంసుందర్ రెడ్డి, సింగిరెడ్డి జీవన్ రెడ్డి,కొమ్మ నరసయ్య, పొనగాని మహేష్, రేషవేణి అవినాష్ తదితరులున్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బియ్యం సోమవారం అందజేశారు. ఇటీవలే నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ మృతి చెందగా దశదిన రోజు అనగా సోమవారం 25కిలోల బియ్యంతో పాటు 1000రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు రామకృష్ణారెడ్డి అందజేశారు.పీఎం అందజేసిన సాన రామకృష్ణారెడ్డికి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి,అగ్గిమల్ల సది,చొప్పదండి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ జీఓపై హై కోర్టు తీర్పే కీలకం

**-సుప్రీంలో పిటిషన్ డిస్మిస్ అయినా తొలగని ఉత్కంఠ**

**చురకలు,విలేఖరి,వెల్గటూర్, అక్టోబర్ 06 :** తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రత్యేక జిఓ 9 ను తీసుకురావడం తో దీనిని వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ డిస్మిస్ అయిన ప్పటికీ హై కోర్టులో ఇదే పిటిషన్ పై ఈనెల8న,విచారణఉండడం తో ఎన్నికలుజరుగుతాయోలేదో నన్న ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం తో పోటీచేసే ఆశా వహులు తీవ్ర ఆందోళన నెలకొంది. జిఓ కు అనుకూలంగా తీర్పురాకుంటే తిరిగి రిజర్వేషన్లుమారుతాయో లేక ఎన్నికలకు బ్రేక్ పడనుందో ననే సందేహాలతో గ్రామాల్లో ఆశావహులు చర్చించుకోవడం తప్ప ఎన్నికలకు ముందుకు వెళ్లడంలేదు.బీసీల 42




శాతం రిజర్వేషన్ జిఓను కొట్టివేయిం చడానికి గట్టి ప్రయత్నమే జరు గుతున్నట్లు తెలుస్తుంది.ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు దాట రాదని గతం లోనే కోర్టు తీర్పు ఇచ్చినప్పటికి ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి దాని ప్రకారం 42శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ గతంలోనిసెక్షన్ 285ఏ,చట్టాన్ని సవరిస్తూ గవర్నర్ ఆమోదానికి పంపించినా ఆమోదించక పోవ దంతో ప్రత్యేక జిఓ 9 ద్వారా ప్రభుత్వం 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికలకు వెళుతుంది. అయితే గవర్నర్ ఆమోదం కాకుండా మూడు నెలలు దాటితే ప్రభుత్వం ప్రత్యేక జిఓ తీసుకు రావచ్చని, ఇది తమిళనాడు ప్రభుత్వం లో జరిగిందని దీన్నిదృష్టిలో పెట్టుకొా నే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిఓ తెచ్చి ఎన్నికలకు వెళుతుండడం తో పాటు కోర్టు తీర్పుకు ఇదే కీలకం అవుతుందనే నమ్మకం తోఉంది.బీసీలకు 25 శాతం, ఎస్సీ లకు 15 శాతం, ఎస్టీ లకు 10 శాతం కల్పిస్తూ 50 శాతం రిజర్వేషన్లు మించకుండా గత ప్రభుత్వం ఎన్నికలు జరిపింది. ప్రస్తుతం ఈ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం చేయడంతో 67 శాతానికి రిజవేషన్లు పెరుగు తున్నాయి. ప్రస్తుతం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల స్థానాలకు రిజర్వేషన్లు కల్పించ దంతో గందరగోళ పరిస్థితి నెల కొంది. ప్రభుత్వ ప్రత్యేక జిఓ చెల్లదని కోర్టు తీర్పునిస్తేరిజర్వేషన్స్ మారుతాయేమో, ఎన్నికలకు బ్రేక్ పడుతుందేమోనన్న పలు అనుమానాలతో ఆశావాహులు ఉత్కంఠకు లోనవుతున్నారు.ఒకవేళ ఎన్నికలు జరిగితే ఎన్నికైన తర్వాత మహారాష్ట్ర లో ఎన్నికలు రద్దు చేసిన సంఘ టన పునరావృతం అవుతుందే మోనన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.బీసీ రిజర్వేషన్స్ పెంపు కారణంగా కోర్టులోనున్న పిటిషన్ విచారణ పూర్తయ్యే వరకు ఆశా వాహులు ముందుకు పోయే పరిస్థితి కన బడడంలేదు. ఈ ఉత్కంఠకు తెరపడాలంటే ఈనెల 8, హై కోర్టు తీర్పు వరకు వేచిచూడక తప్పని పరిస్థితి.

# మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు

**- దళిత సంఘం నిర్మాణానికి కోటి నిధులు మంజూరు పట్ల హర్షం**
**-మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన నాయకులు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మంథని అక్టోబర్ 6 :** మాట ఇస్తే అభివృద్ధికి కట్టుబడి ఉంటూ, మడమ తిప్పని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని దళిత సంఘం నాయకులు కొనియాడారు. సోమవారం అంబేద్కర్ భవనం కోసం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోటి రూపాయలు మంజూరు చేయించడంతో మంథని పట్టణం ప్రధాన చౌరస్తాలో దళిత సంఘం నాయకులు ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్



బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సింగారపు కిష్టయ్య, సీనియర్ నాయకులు నూకల బానయ్య లు మాట్లాడుతూ....మంథనిలో అంబేద్కర్ భవనం నిర్మించుకొని విద్యార్థులకు ఉపయోగపడేటట్టు లైబ్రరీ నిర్మించుకొని, అలాగే కమ్యూనిటీ ఫంక్షన్ హాల్, అన్ని రకాలుగా దళిత సంఘాలకు ఉపయోగపడేటట్టుగా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, దివంగనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు వాళ్ళ యొక్క ఆలోచన విధానాన్ని, వాళ్ల యొక్క ఆశయాలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబులు ముందుకు తీసుకెళ్తారని అని అన్నారు. కొందరు ఏం అభివృద్ధి చేయకుండానే వాళ్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, అభివృద్ధి అంటేనే "దుద్దిల్ల కుటుంబం దుదిల్ల కుటుంబం అంటేనే అభివృద్ధి" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజేందర్, పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, రొడ్డ రాజేశ్వర్ రావు, అక్కపాక సంపత్, ఆర్ల నారాయణ, నాగెల్లి జానీ, తదితరులు పాల్గొన్నారు.

# "న్యూఇండియా పార్టీ"కి షోకాజ్ నోటీస్ జారీ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) అక్టోబర్ 06 :** న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా



నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించక పోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించ కపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడ తాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.


# సేవకు తగిన ప్రతిఫలం



**-రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు**
**-ఎన్ఎస్ఎస్‌కు దక్కిన గౌరవం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 06 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం, నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన వంగపల్లి మని సాయి సిఎంఆర్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు నేషనల్ సర్వీస్ స్కీమ్ (NSS) స్వచ్ఛంద సంస్థలో చేరి అత్యంత ప్రతిభ కనబరిచి సమాజ సేవలో అద్భుతంగా కృషి చేసినందుకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా సోమవారం ఢిల్లీలోని రాజ్ భవన్‌లో అవార్డును అందుకు న్నారు.కాగా మని సాయి ప్రముఖ ఎన్నారై రాధారపు సత్యం, కాంట్రాక్టర్ శంకర్ కు మేనల్లుడు ఈ సందర్భంగా మని సాయికి మేనమామ లు రాదారపు శంకర్- పుష్పలత రాదారపు సత్యం- పద్మ, లు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పూర్ణిమ వేడుకలు



**-వాడ వాడల్లో కోజాగరణ వేడుకలు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 6 :** ఆశ్వీయుజ మాసంలో వచ్చే పున్నమి రోజున పూజాగరణ ఉత్సవాలు జరుపుకోవడం సనాతన సంప్రదాయంగా వస్తున్నది. సోమవారం రాత్రి పాలలో చంద్రుని ప్రతిబింబాన్ని చూసి సేవించడం అనాది వాస్తు నానవాయితీ. ఈ పాలన స్వీకరిస్తే అంతా శుభం జరుగుతుందని ప్రజల్లో ప్రగాఢ విశ్వాసం నెలకొంది.అమ్మవారి ఆరాధనకు చాలా విశేషమైన రోజు. సాధారణంగా అందరూ దేవీ నవరాత్రులు 9 రోజులు చేస్తే, దేవీ ఉపాసకులు అమ్మవారి ఆరాధన ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుంచి పూర్ణిమ వరకు 15 రోజుల పాటు చేస్తారు. ఏడాదిలో ఈ పూర్ణిమనాడు మాత్రమే చంద్రుడు పూర్తి 16 కళలతో ప్రకాశిస్తాడు. అందువల్ల ఈరోజు చంద్రుడిని పూజిస్తే ఎంతో పుణ్యం. ఈ శరత్ పూర్ణిమ రోజున చంద్రకిరణాలకు విశేషమైన శక్తి ఉంటుంది. ఈ కిరణాలు శారీరక, మానసిక రుగ్మతలను దూరం చేస్తాయి. అందువల్ల చంద్రకాంతిలో కూర్చుని లలితా సహస్రనామ పారాయణం చేయడం, ఆవుపాలతో చేసిన పరమాన్నం చంద్రుడికి నివేదన చేసి రాత్రంతా చంద్రకాంతిలో ఉంచి, ఉదయాన్నే దాన్ని ప్రసాదంగా స్వీకరిస్తారు. చంద్రకాంతి నుంచి ఈ పౌర్ణమి రోజున అమృతం కురుస్తుందని శాస్త్రం చెబుతోంది. చంద్రకాంతిలో ఉంచిన పరమాన్నం చంద్రకిరణాలలో ఉన్న ఓషధీతత్వాన్ని తనలో ఇముడ్చుకుంటుంది. మర్నాడు ఉదయం పరమాన్నాన్ని కుటుంబసభ్యులందరూ నైవేద్యంగా స్వీకరించాలి. శ్రీకృష్ణుడు పరిపూర్ణావతారం. ఆయనలో 16 కళలున్నాయి. అందుకే ఈ శరత్ పూర్ణిమను బృందావనంలో 'రాసపూర్ణిమ' అంటారు. శ్రీకృష్ణుడు ఈరోజే మహారాసలీల సలిపాడని అంటారు. కృష్ణుడి వేణుగానం విన్న గోపికలు, అన్నీ వదిలేసి ఆయన కోసం అడవిలో పరుగెత్తగా, కొన్ని వేలమంది కృష్ణులు వేలమంది గోపికలతో ఈ పున్నమి రాత్రి మొత్తం నాట్యం చేశారట. ఈ పూర్ణిమకు కోజ గరి పూర్ణిమ అనే పేరు కూడా ఉంది. కోజాగరి పూర్ణిమ రోజున లక్ష్మీదేవిని పూజిస్తారు.